# టెన్షన్



భళ్ళమూడి శేషసాయి

శశి హేండ్ బ్యాగ్ తగిలించుకొని గబగబా పరుగులు తీస్తోంది. ఆఫీసులో పది గంటలకే ఉండాలి. కానీ ఈ రోజు పదిగంటలు దాటి అరగంట అయింది. తల దువ్వుకొని జడ వేసుకునేందుకు కూడా మరి టైం లేక పొడుగాటి జుత్తుకి ఒక రబ్బరు బ్యాండ్ తగిలించుకొని బస్‌స్టాప్ వైపు గబగబా నడుస్తోంది. క్షణాలలో బస్‌స్టాప్ చేరుకుంది. ఏ దేముడు కరుణించాడో తెలీదుగాని వెంటనే సిటీ బస్ దొరికింది. బస్ జనంతో కిటకిట లాడుతున్నా బస్ దొరికినందుకు సంతోషించింది. బస్సు నల్లని రోడ్డు మీద మెత్తగా పోతోంది. బస్సులో జనం, రకరకాల మనుషులు రకరకాల వాదోపవాదాలు, కబుర్లతో నిండింది. కాని తన మనస్సంతా బెంగతో నిండింది. కారణం ఆఫీసరు యమా స్ట్రిక్ట్. తన ఆలోచనలు పరుగులు తీస్తుంటే బస్సు ఆగింది సిగ్నల్ పడి. ప్రక్కకి చూసింది అసహనంగా. రోడ్డు మీద దృశ్యాన్ని చూసి ఒక్కసారి ఆనందించింది. తన భయాన్ని మదిలోంచి తరిమి కొట్టింది. తన గుండె తేలిక అయింది. కదలనని మొరాయించిన కారు బోనెట్ ఎత్తి, పాట్లు పడుతున్న తన ఆఫీసు మేనేజర్‌ని చూసి తనలో తానే నవ్వుకుంది. 'నీకన్నా నేనే ముందు వెళ్ళిపోతానులే' అని అనుకుంది. బస్సు జర్క్ ఇచ్చి ముందుకు కదిలింది.

ఆఫీసరు లేనప్పుడు ఆఫీసులన్నీ పేకాట కేంద్రాల్లా, చేపల బజారులా వుంటాయన్నది తనకి తెలుసు. ముఖ్యంగా తన ఆఫీసులో మేనేజర్ లేనప్పుడు అంతా ఒక చోట గుమి గూడి ప్రక్కింటి పంకజం గురించో, రోడ్డు మీద వెళుతున్న ఆడాళ్ళ గురించో, అమితాబ్ హైట్, చంద్రబాబు గెడ్డం గురించి రకరకాల డిస్కషన్స్ జరుగుతూ వుండేవి. కాని ఈ రోజు ఆఫీసరు రోడ్డు మీద కారుతో ఫీట్స్ చేస్తున్నాడు. తన కళ్ళతో తనే చూసింది. పైగా పోర్టికోల్‌లో ఆఫీసరు కారు కూడా లేదు. నో డౌట్! అతను రాలేదు. "తను తనాఫీసులోనికే వచ్చిందా?" అన్న అనుమానం ఒక్కసారి ఆమెకి



కలిగి చుట్టూ చూసింది. ఎవరి పని వారు చక్కగా చేసుకుంటున్నారు, శవ మౌనం పాటిస్తున్నట్లు కిక్కురుమనకుండా దించిన తల ఎత్తకుండా. హెడ్ క్లర్క్ వైపు నడిచింది. ఎప్పుడూ ఆడగాలి తగిలే సరిగి చొంగ కార్చే హెడ్ క్లర్క్ కామ రాజు తల ఎత్త లేదు. "ఏమైవుంటుంది?" అని తనలో తాను అనుకునే లోగా ప్యూన్ పాపారావు రావడంతో 'క్యా కహానీ....?" అంది నాటకీయంగా. "హెడ్డాఫీసు నుంచి కొత్త మేనేజర్ గారు వచ్చారు" అన్నాడు మెల్లగా. గుండెల్లో రాయ పడినట్లు అయి "మరి మన మేనేజర్ గారో?" అంది అమాయకంగా.

"అయ్యగారిని ఇక్కడ దించి.... ఏదో పని మీద వెళ్లారు." అని చెప్పగానే..... "హతోశ్మి" అని తల పట్టుకొని కూర్చొని "అయిపోయింది..... నా పని ఈ రోజుతో సరి" అనుకుంటుండగానే పాపారావు వచ్చి, పెద్దయ్యగారు మిమ్మల్ని రమ్మని పిలుస్తున్నారు అనగానే, భయపడుతూనే లోనికి వెళ్లింది. లేటు అయినందుకు ఏమి చెప్పాలి అని ఆలోచించుకుంటూనే వెళ్ళి "నమస్తే సార్" అనగానే తల ఎత్తి ఒక్కసారి చూసి "వెంటనే వీటిని టైపు చేసి తీసుకురండి" అంటూ ఓ కాగితం తన కందించి తన పనిలో నిమగ్నమయ్యాడతను.

గదిలోంచి బయటకు వచ్చిన శశి మొఖం ఎర్రబడింది. ముత్యాల్లా చెమట బిందువులు ఆమె నుదుటన మెరుస్తున్నాయి. ఆమె చేతిలోని కాగితాలు ఆమెని వెక్కిరిస్తున్నట్లుగా రెపరెపలాడుతున్నాయి. "చండశాసనుడి వేటుకి బలైపోయింది..... పాపం పూర్ గర్ల్" అని వెటకారంగా అన్న గుమాస్తా రామ్మూర్తి మాటలు ఆమె చెవిలో పడడంతో..... తన చేతిలో నున్న సస్పెండ్ లెటర్ ప్రొఫార్మాను చించి చెత్త బుట్టలో వేయాలి అన్నంత కోపం వచ్చినా.... తమాయించుకొని, గబగబా టైపు చేసేసి.... భయపడుతూనే ఆఫీసరు గదిలోనికి వెళ్లి ఇచ్చింది.

తెల్లని గుండ్రని ముఖం, మెరుస్తున్న బట్ట బుర్ర నీలి రంగు కోటు, చిన్న మీసం కనీ కనిపించని నవ్వు ముఖంలో మేనేజర్‌ని చూస్తూ.... "వూరుకుంటే లాభం లేదు. తను పెదవి విప్పక పోతే తనని సస్పెండ్ చేయక తప్పదు...." అని మనస్సులో అనుకొని.... "జరిగిన లేటుకి కారణం.... తన సిన్సియారిటీని మేనేజర్‌కి చెప్పాలి.... చెప్పాలి...." అనుకుంది.

"సార్.... ఒక్క నిమిషం సస్పెండ్ లెటర్‌లో పేరు రాసే ముందు నా మాట వినండి." అని ధైర్యంగా రెండు మాటలు అనేసరికి ఆమెలోని ఉక్రోషం ఒక్కసారి కట్టలు తెంచుకొని

"రాజులు పోయినా.... రాజ్యాలు పోయినా.... యుగాలు మారినా, ప్రభుత్వాలు మారినా ఈ



## పెళ్ళి చేసుకుందా?

మమతా కులకర్ణి తన డేషింగ్ నేచర్‌తో బాలీవుడ్‌లో సంచలనం రేపింది. తాజాగా అమెరికా వెళ్ళి, అమెరికాలో వున్న తన బోయ్‌ఫ్రెండ్‌తో పెళ్ళి చేసుకుని మరీ ఇండియా వచ్చింది అంటున్నారు బాలీవుడ్ సినీ పండితులు. అయితే మమత మాత్రం 'పెళ్ళి చేసుకుంటే భయం దేనికి? పబ్లిక్‌గా చెప్పే దాన్నిగా!' అంటోంది. (ఇది గ్లామరు ఫీల్డు తల్లీ!)

ప్రపంచంలో పురుషాధిక్యత పోలేదు.... ఆడవాళ్ళు మగవాళ్ళకన్నా ఎక్కువ కష్టపడుతున్నప్పటికీ, ఆడది.... అబల.... అన్న చిన్న చూపు పోలేదు. ఆడదంటే ఆట బొమ్మలా చూస్తారు. ఎంత చదువుకున్నా ఆమెకు మగాళ్ళు విలువ ఇవ్వరు. ఆడదానికి ఎక్కడా సుఖం లేదు. పగలంతా ఆఫీసులో పనిచేసి, ఇంటికి వెళ్ళి నవకాయ పిండివంటలతో వండి, 'భోజనానికి రండి సార్'.... అని పిలిస్తేగాని రాని ఇంట్లో మగాడు, భోజనం కలిపి నోటికి అందిస్తే గాని తినలేని పిల్లలు. వాళ్ళందరి అవసరాలు తీర్చి ఇటు ఆఫీసులో ఏ పనీ పెండింగ్ వుంచకుండా కాలాన్ని వృధా చేయకుండా నా పని నే చేసుకుపోతాను. ఖర్మకాలి ఒక్కరోజు..... అదీ మీరొచ్చిన రోజే లేటుగా రావడం నా దురదృష్టం. సార్.... నా ఆవేదనంతా మీ ముందుంచాను.... మన ఆఫీసులోనే చూడండి..... మగస్టాఫ్ అంతా సమయం దొరికినప్పుడల్లా గప్పాలు కొట్టుకుంటూ, కేంటీన్‌కి పోయి సిగరెట్స్ కాల్చుకుంటూ గంటలు..... గంటలు వృధా చేస్తారు.... కాని..... నా విషయం ఏ రోజూ కూడా ఒక్క నిమిషం వేస్టు చెయ్యను" అంటూ తన ఆవేశాన్నంతటిని బిగ్‌బాస్ ముందు చెప్పేసి గబగబా గ్లాసుడు నీళ్లు తాగింది శశి.

గదిలో ఏ.సి. పనిచేస్తున్నా శశి నుదుటన పట్టిన చమటలు చూసి మేనేజర్ చిన్నగా నవ్వుతూ..... "చూడు..... శశీ.... రియల్లీ ఐయామ్ వెరీ హేపీ.... నేను మన అన్ని బ్రాంచి ఆఫీసులు చూసి వస్తున్నాను. టైపిస్టు రామారావు, సుందరం, ప్రకాష్ వీళ్ళ అందరి టేబుళ్ళ మీద టైపు చెయ్యవలసిన ఫైళ్ళు, కాగితాలు ముక్తికి నోచుకోక మగ్గుతున్నాయి. మన ఈ ఆఫీసులో సుమారు రెండు మూడు సెక్షన్‌లలో లేడీ టైపిస్టులు వున్న చోట మాత్రం పెండింగ్ వర్క్స్ లేవు. నేను టైపు చెయ్యమన్న ప్రొఫార్మా నీ కోసం కాదు. జంట్స్‌ని తప్పించి ఆ ప్లేస్‌లో లేడీ టైపిస్టుని అపాయింట్ చెయ్యడానికి" అని బిగ్‌బాస్ నవ్వుతూ చెప్పేసరికి శశికి ఆనందం ఆశ్చర్యం ఒకేసారి కలిగి పెల్లుబికి రాబోతున్న కన్నీటిని, కట్టలు తెంచుకురాబోతున్న దుఃఖాన్ని రెండు పెదాలు గట్టిగా నొక్కి పట్టి రెండు చేతులూ ఎత్తి అతనికి దండం పెట్టి ఆనందంగా ఆఫీసు గదిలోంచి దూది పింజెలాంటి మనస్సుతో బయటకు వచ్చింది. ❋

